# తాండూరులో జోరుగా అభివృద్ధి పనులు

■ నేడు రూ.54.72 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



ప్రారంభోత్సవానికి సిద్ధమైన బ్రిడ్జీ

తాండూరు, అక్టోబర్ 8: రాష్ట్ర ప్రభుత్వం తాండూరు నియోజకవర్గానికి భారీ ఎత్తున నిధులు విడుదల చేయడంతో అభివృద్ధి పనులు పరుగు తీసేలా మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ప్రణాళికలు రూపొందించారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావును మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పలుమార్లు కలిసి నియోజక వర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరడంతో నెల రోజుల వ్యవధిలోనే రూ.వేల కోట్ల నిధులు మంజూరు చేశారు. దీంతో జోరుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పూర్తయిన పనుల ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. సోమవారం నియోజక వర్గంలో రూ.54 కోట్ల 72 లక్షల 44 వేల అభివృద్ధి పనులకు మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. రూ.4.85 కోట్లతో బొంకూరు–బిజ్వార్ వాగులో బ్రిడ్జీ, రూ.7 కోట్ల 67 లక్షల 70 వేలతో ఖాంజాపూర్ వాగులో చెక్‌డ్యాం, రూ.8.74 కోట్లతో చంద్రవంచ వాగులో చెక్‌డ్యాం, రూ.10.18 కోట్లతో బెన్నూర్ వాగులో చెక్‌డ్యాం, రూ.87.50 కోట్లతో గొటికకలాన్–పాటిమీదిపల్లి రోడ్డు, రూ.2.68 కోట్లతో నాగారం–చెన్నారం రోడ్డు, రూ.2 కోట్లతో తాండూరు మున్సిపల్‌లో గ్రీనరి, రూ.6 కోట్లతో ఆదర్శతులసీనగర్‌లో కేసీఆర్ థీంపార్కు, రూ. కోటితో 26వ వార్డులో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే విధంగా రూ.8.90 కోట్లతో నిర్మించిన బుద్దారం, గాజీపూర్ వంతెన, రూ.86 లక్షలతో నిర్మించిన ముద్దాయిపేట్ బ్రిడ్జీ, రూ. 25 లక్షలతో 8వ వార్డులో నిర్మించిన డ్వాక్రా,అంగన్‌వాడీ భవనం, రూ.15 లక్షలతో 9వ వార్డులో నిర్మించిన డ్వాక్రా, అంగన్‌వాడీ భవనం, రూ.25 లక్షలతో 19వ వార్డులో నిర్మించిన డ్వాక్రా, అంగన్‌వాడీ భవనం, రూ.15 లక్షలతో 34వ వార్డులో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, రూ.8.50 లక్షలతో ఎల్మకన్యలో నిర్మించిన ఆరోగ్యకేంద్రం, రూ.7.50 లక్షలతో నిర్మించిన మీ సేవ భవనం ప్రారంభోత్సవం చేయనున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేశారు.

# పల్లెల ప్రగతే సర్కార్ లక్ష్యం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



నాగుసాన్‌పల్లిలో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆనంద్

ధారూరు,అక్టోబర్ 8: తెలంగాణలోని ప్రతి పల్లె అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం ధారూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రూ.2.20కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఎబ్బనూర్ గ్రామంలో రూ.20లక్షల నిధులతో నూతనంగా వేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. చింతకుంట గ్రామంలో రూ.15లక్షల నిధులతో సీసీ రోడ్డును, రూ.ఐదులక్షలు నిధులతో నిర్మించిన ఫార్మేషన్ రోడ్డును ప్రారంభించారు. హరిధాస్‌పల్లిలో రూ.11లక్షలు నిధులతో పీఏసీఎస్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కుక్కింద గ్రామంలో రూ. 9లక్షల నిధులతో నిర్మించనున్న అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నర్సాపూర్ గ్రామంలో రూ.15లక్షలు నిధులతో వేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గడ్డమీది గంగారం గ్రామంలో రూ.17.50 లక్షలు నిధులతో నూతనంగా వేసిన రోడ్డును ప్రారంభించారు. అల్లాపూర్ గ్రామంలో రూ.15లక్షలు నిధులతో వేసిన సీసీ రోడ్డును ప్రారంభించి, రూ. 20లక్షలతో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ధారూరు మండల కేంద్రంలో రూ.ఐదులక్షలు నిధులతో ఈద్గా కాంపౌండ్ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంపల్లి, కుమ్మరిపల్లి, మైలారం, నాగుసాన్‌పల్లి. గ్రామాల్లో రూ. 20లక్షల నిధులతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. తరిగోపుల గ్రామంలో రూ.7.50లక్షల నిధులతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. అలాగే గ్రామంలో క్రీడా సామగ్రిని యువజన సంఘం సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ కోస్నం సుజాతా వేణుగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజూనాయక్, ప్రధాన కార్యదర్శులు కావలి అంజయ్య, రాజుగుప్తా, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచులు అనిత, లక్ష్మీమ్మ, బుగ్గమ్మ, చంద్రయ్య, అమర్‌నాథ్, జయమ్మ, చంద్రమౌళి, చంద్రకళ, శ్రీని వాస్, బాబ్యానాయక్, కోస్నం విశాల, పి. వెంకటయ్య, పార్టీ మండల నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మోహిజ్‌ఖురేషి, రాములు, సంతోష్‌కుమార్, వెంకటయ్య, సుధాకర్‌గౌడ్, బాల్‌రాజ్‌నాయక్, ప్రభాకర్ రెడ్డి, బిచ్చప్ప, నందు, యాదయ్య, బాబయ్య, వెంకట్ రాంరెడ్డి, దేవేందర్, వెంకటయ్య పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యం

కులకచర్ల, అక్టోబర్ 8 : డీసీసీబీ ద్వారా రైతాంగ అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కులకచర్ల మండల కేంద్రంలోని నూతన పీఏసీఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రూ. 300 కోట్ల టర్నోవర్‌తో ఉన్న సోసైటీని మూడువేల కోట్ల టర్నోవర్‌కు పెంచామన్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రతి సోసైటీ పరిధిలో నూతనంగా గోదాముల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రైతు బిడ్డలు విదేశాల్లో చదువుకునేందుకు రూ. 25 లక్షల రుణాలు సోసైటీల ద్వారా అందించేందుకు పాలకవర్గం కృషి చేస్తున్నదన్నారు. సోసైటీల ద్వారా గృహరుణాలు అందించేందుకు చర్యలు తీసుకున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి రూ. 10లక్షలు, మండల కేంద్రంలో ఉన్నవారికి రూ. 25లక్షలు, పట్టణ స్థాయిలో ఉన్న రైతులకు 75లక్షల వరకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. రూ.150 కోట్లతో ప్రతి సోసైటీని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, పీఏసీఎస్ సీఈవో బక్కారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

**పీఏసీఎస్ నూతన భవనాల ప్రారంభం**

కులకచర్ల మండలంలో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ భవనాలను డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. కులకచర్ల ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో కులకచర్ల మండల కేంద్రంలో 50లక్షలతో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ భవనాన్ని ప్రా రంభించారు. అనంతరం కులకచర్ల గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 40లక్షలతో నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు. కులకచర్ల మండలం తిర్మలాపూర్ గ్రామంలో రూ.1.75లక్షలతో నిర్మించిన రైస్‌మిల్, గోదామ్‌లను డీసీసీబీ చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు కొండయ్య, కటికె నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు మాలె కృష్ణయ్య, ఆంజనేయులు, బాల్‌రెడ్డి, పీఏసీఎస్ సీఈవో బక్కారెడ్డి, రాంలాల్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి అసత్యపు మాటలు



మాట్లాడుతున్న జొన్నల రవిశంకర్

వికారాబాద్, అక్టోబర్ 8 : తనపై అసత్యాలు మాట్లాడడం మాజీ మంత్రి ప్రసాద్ కుమార్‌కు తగదని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు జొన్నల రవిశంకర్ అన్నారు. ఆదివారం బుగ్గరామలింగేశ్వరా లయం వద్ద బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారం కోసం, సోదరి పెండ్లి, ఇతర వాటికి డబ్బులు ఇచ్చానని మాజీ మంత్రి అనడం చాలా బాధాకరమన్నారు. బుగ్గరామలింగేశ్వరుడి సాక్షిగా మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన సంవత్సరంలోపే తనపై ఆరోపణలు చేయడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శన మన్నా రు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మంచన్‌పల్లి సురేశ్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు గిరీష్‌కొఠారీ, నాయకులు సుభాన్‌రెడ్డి, కిశోర్, రాము, రాజ శేఖర్‌గౌడ్, షఫీ, రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో రేషన్ డీలర్ మృతి



బొంరాస్‌పేట, అక్టోబర్ 8 : బొంరాస్‌పేట గ్రామ పంచాయతీ పరిధిలోని గాజుల కుంటతండాకు చెందిన రేషన్ డీలర్ రాములు నాయక్ ఆదివారం అనా రోగ్యంతో మృతిచెందాడు. ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రారంభం నుంచి ఆయన బొం రాస్‌పేటలోని రెండవ నంబరు రేషన్ దుకాణానికి డీలర్‌గా వ్యవహరిస్తున్నాడు. వినియోగదారులకు ఎంతో ఓపికగా సరుకులు అందించి ప్రజల మెప్పు పొందారు. ఆయన మృతిపట్ల మండలంలోని రేషన్ డీలర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

**పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి**



బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, అక్టోబర్ 8 : బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పరిగి మండలం నర్సయ్యగూడకు రూ. 2.50కోట్లు, రావులపల్లికి రూ.1.80కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణానికి, పరిగి పట్టణంలోని 5వ వార్డులో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సయ్యగూడ, రావులపల్లి రోడ్లు సైతం సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. పరిగి మున్సిపాలిటీకి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రెండవ విడతలో మంజూరు చేయించిన రూ.25కోట్లకు సంబంధించిన పనులకు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరణం అరవిందరావు, జడ్పీటీసీ బి.హరిప్రియ, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, సీనియర్ నాయకుడు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సర్పంచ్‌లు అంజమ్మ, రాములమ్మ, వెంకటరామకృష్ణారెడ్డి, గోపాల్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ**

తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. పరిగిలో ఏర్పాటుచేసిన ఐలమ్మ విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, ఎంపీపీ కరణం అరవిందరావు, జడ్పీటీసీ హరిప్రి య, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, ఎంఈవో హరిశ్చంద్ర, నాయ కులు లాల్‌కృష్ణప్రసాద్, దత్తాత్రేయ, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రాములు, పి.ఆంజనేయులు, పి.కృష్ణ, పి.శేఖర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

**దోమలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**

దోమ, అక్టోబర్ 8 : దోమ మండల కేంద్రంలో ముదిరాజుల అభ్యున్నతికి రూ. 12.25 లక్షల వ్యయంతో నిర్మించిన ముదిరాజ్ మత్స్య సహకార సంఘం భవనాన్ని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి జడ్పీటీసీ నాగిరెడ్డితో కలిసి ప్రారంభించారు. బట్లచందారం గ్రామ పంచాయితీకి మంజూరైన రూ.1.25 లక్షలతో బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. దిర్సంపల్లి పంచాయతీ అనుబంధ గ్రామమైన అనంతరెడ్డిపల్లి గ్రామానికి రూ. 65 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు మంజూరు కాగా పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కొండాయపల్లిలో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ మల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ లక్ష్మయ్యముదిరాజ్, మాజీ ఎంపీపీ రాజగోపాలచారి,మత్స్య సహకారం సంఘం అధ్యక్షుడు బిచ్చన్నముదిరాజ్,జిల్లా అధ్యక్షుడు హన్మంతు ముదిరాజ్, దిర్సంపల్లి సర్పంచ్ శాంతాకొండారెడ్డి, బట్లచందారం సర్పంచ్ రాములు,ఎంపీటీసీలు నవాజ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, రాములు, నాయకులు హన్మంతు, కొండారెడ్డి, రఫీక్‌పాష, షఫి, కృష్ణారెడ్డి, మచ్చేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో కరెంట్ సమస్య పరిష్కారం



బూర్గుపల్లిలో స్తంభాలు వేస్తున్న సిబ్బంది

వికారాబాద్, అక్టోబర్ 8 : వికారాబాద్ పట్టణంలోని 9వ వార్డు బూర్గుపల్లిలో బీసీ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి స్థానికుల సమస్యను ఎమ్మెల్యే ఆనంద్ నెరవేర్చారని బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు అనంత్‌రెడ్డి తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే 'మీతో నేను' కార్యక్రమంలో భాగంగా బూర్గుపల్లిలో పర్యటించారు. కాలనీ వాసులు విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే స్పందించిన ఆయన విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. దీంతో కాలనీ వాసులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.